సీకేదిన్నె ప్రభుత్వ భూములను పరీక్షించకపోతే ఆందోళన :సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : చింతకొమ్మదిన్నె మండల పరిధి లోని కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూము లు అన్యాక్రాంతమై పోతున్నాయని ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రభుత్వ భూములు పర్యవేక్షించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఆజాద్ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సీకేదిన్నె, పాపా సాహెబ్ పేట, ఆజాద్ నగర్, ఊటుకూరు, మామిళ్ళపల్లి, బుగ్గ దాం, మండలంలోని అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని కోట్లాది రూపాయలు సంపాదించు కుంటున్నా రెవెన్యూ అధికారులు చూసి కళ్లపగిస్తున్నారు తప్ప ఏమాత్రం వాటిని పరిరక్షించలేకపోతున్నారని ఈ తీరును ఎవరైనా ప్రశ్నిస్తే పోలీసులను రంగంలోకి దించుతూ ప్రశ్నించే వారి పైన కేసులు బనాయించడం పరిపాటిగా మారిందని ప్రైవేట్ వ్యక్తులు వెంచర్లు వేసి కోట్లాది రూపాయలు గణిస్తున్న వాటిని పరిరక్షించడంలో జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు మామూలు ముట్టుతున్నాయి అనేటువంటి విషయంలో వాస్తవం ఉందన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి నానెపాటి, మండల నాయకులు ఎన్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి పర్యావరణాని కాపాడండి : ఎమ్మెల్సీ



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలం బండి నరవ దేవస్థానం (కొండుగారిపల్లి) వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యా వరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానాల అధ్యక్షుడు పంగా గురువిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పుత్త శ్రీరాములు, రామకృష్ణారెడ్డి, పుల్లయ్య, రామసుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, రుద్రవరం శ్రీనివాసులు, రమణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సమాచార శాఖ పబ్లిసిటీ అసిస్టెంట్ టి. వెంకటసుబ్బయ్య మృతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాచార పౌర సంబంధాల శాఖ, కడప కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టి. వెంకట సుబ్బయ్య మంగళవారం సాయంత్రం వారి స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలియచేశారని డి.ఐ.పీ. ఆర్.ఓ. వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టి. వెంకట సుబ్బయ్య ఆకస్మిక మరణం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన మృతి పట్ల సమాచార శాఖ ఆర్.జె.డి. ఎస్. మహబూబ్ బాషా, డి.ఐ.పీ.ఆర్.ఓ. పి.వేణుగోపాల్ రెడ్డి, సహాయ ఇంజినీర్ శ్రీనివాస రావు, అదనపు పిఆర్ఓ డి. మస్తాన్ సాహెబ్, ఎపి ఆర్వో సునీల్ సాగర్, పీఆర్ఓ రవి కుమార్, ఏవీఎస్ నాగయ్య, సమాచార శాఖ సిబ్బంది తదితరులు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే అన్నమయ్య జిల్లా రాయచోటి సమాచార, పౌర సంబంధాల శాఖ డిఐపిఆర్వో భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్వో సిహెచ్ పురుషోత్తం, ఇంజనీర్ నాగేశ్వర రావు తదితర సిబ్బంది కూడా ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్న అన్ని అర్హతలున్న డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఏపీ డియస్సి కాంట్రాక్టు పారామెడి కల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10,030 వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్స్ నందు ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్‌తోపాటు మేల్ హెల్త్ అసిస్టెంట్ల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పీడర్ క్యాడరైన మేల్ హెల్త్ అసిస్టెంట్ వ్యవస్థను రద్దు కాకుండా కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. పీడర్ క్యాడర్ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) తోపాటు హెల్త్ సూపర్వైజర్, మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ ఎడ్యుకేటర్ క్యాడర్ లను మరుగున పడకుండా కాపాడాలని, తద్వారా వైద్యఆరోగ్య శాఖను బలోపేతం చేసి సమాజంలో వ్యాధుల నివారణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా స్థాయి పోటీలకు డిఏవి విద్యార్థులు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని నల్లింగాయ పల్లె గ్రామంలో డిఏవి భారతి విద్యా మందిర్ విద్యార్థులు అండర్ 17 బాలికల డి హర్షిత అండర్ 14 బాలికల విభాగం లో పి. వైశాలి బాల్ బ్యాడ్మిం టన్ క్రీడా పోటీలలో విద్యార్థు లు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలు ఈనెల 21 తేదీల్లో ప్రొద్దుటూరు నగరంలోని పూజ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. అంతకు ముందే విద్యార్థు లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాయామ ఉపాధ్యా యుడు చందు క్రీడల విజేతలుగా నిలిచిన విద్యార్థు లు అభినందిం చారు. రానున్న రోజుల్లో పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆక్షేపించారు.

పుస్తక సంచార వాహనం ప్రారంభించిన ఎస్ఐ

విశాలాంధ్ర-జమ్మలమడుగు : విశాలాంధ్ర చేస్తున్న సాహిత్యసేవ అభినందనీయ మని జమ్మలమడుగు సబ్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు అన్నా రు. జమ్మలమడుగు పట్టణం లోని పోలీస్ పెట్రోల్ బంక్ ఎదుట మంగళవారం విశాలాంధ్ర సమాచార వాహనాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేటి సమాజంలో పుస్తక పఠనం చాలా అవసరమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా విశాలాంధ్ర చేస్తున్న సాహిత్య సేవను ఆయన కొనియాడారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. సంచార వాహనం జమ్మలమడుగు పట్టణంలో రెండురోజుల పాటు ఉం టుందని ఈ ప్రదర్శనలో పిల్లల పుస్తకాలు, గ్రామర్, సైన్స్, ఆధ్యాత్మిక పుస్తకాలు, పర్సనాలిటీ డెవలప్మెంటు, వివిధ రచయిత తెలుగు సాహిత్యాలు, నవలలు, తె లుగు, ఇంగ్లీషులో ఉన్నట్లు తెలిపారు.

హలో కార్మిక చలో రాజమండ్రి

భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని చిలకల బావి దగ్గర ఉన్న హెూచిమెన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో మంగళవారం జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి బాధుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి మాట్లాడుతూ మొత్తం భారతదేశ జనభా 130 కోట్లు ఉంటే అందులో 40 మిలియన్లు నిర్మాణ రంగంలో పనిచేయు కార్మికులు ఉన్నట్లు భారతదేశ గణాంకాలు చెబుతున్నాయి. కాని ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఈ భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒరగబెట్టింది ఏమిటి? ఈ కార్మికుల సంక్షేమం కోసం 1996లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టంచేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రతి నిర్మాణ సముదాయాల నుండి 1శాతం సెస్ వసూలు చేసి దాని ద్వారా వచ్చిన సొమ్ముతో నిధిని ఏర్పాటుచేసి పటిష్టంగా అమలుచేసి, భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని తెల్పింది. కాని దానిని సక్రమంగా అమలుచేసిన పాలకులు లేరన్నారు.. పైగా ప్రస్తుతం ఉన్న మోడి ప్రభుత్వం ఉన్న చట్టాలనే ఊడదీకే పనిలో ఉన్నదన్నారు. మనం పోరాటాల ద్వారా సాధించుకున్న 1996 చట్టాన్ని నాలుగు లేబరు కోడ్లలో కలిపివేసింది. భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర నష్టం కల్గుతుంది. అదీకాక ఇటీవల దేశంలో వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఈ చట్టానికి తూట్లు పొడిచి వేల కోట్లు వాడుకుని వారి ప్రభుత్వ అవసరాలకు దారిమళ్లిస్తున్నారు. ఈ విషయం స్వయాన కేంద్ర ఆడిట్ జనరల్ (కాగ్) నివేదిక వెల్లడించింది.కావున మోడి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు చాలా నష్టం కలగజేసింది అన్నారు. నవంబర్ 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరుగు జాతీయ మహాసభలను భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగన్న, కడప నగర అధ్యక్షుడు పిచ్చినేని సుబ్బారాయుడు, నగర నాయకులు తారక్ రామారావు, భీమరాజు, నాగిరెడ్డి, నారాయణ, పక్కీరప్ప, ఇన్సాఫ్ నగర కార్యదర్శి మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఉచిత రక్త గ్రూప్ తెలిపే క్యాంప్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఆపద అంటే ఆర సెకండ్ కూడా ఆగేది లేదు రైట్ ఇన్ ఆర్గనైజెషన్ మనిషిగా తన వంతు బాధ్యతగా, రక్తం సహా యం చేయాలనే స్ఫూర్తిని నింపుకొని, తన స్నేహితుల తో కలిసి రక్తదాతల గ్రూప్ అనే వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేశారు నాయబ్ రసూల్. దాతల సహాయంతో, స్నేహితుల సహాయంతో రక్తం ఎవరికి అవసరం వచ్చినా పోరుమామిళ్ల పరిసర ప్రాంతాలలోని, నాలుగు మండలాలలో ఉన్న ఏ హాస్పిటల్లోనైనా గాని ఏ తల్లికి ఏ క్షతగాత్రునికి రక్త సహాయం వచ్చిన మేమున్నాము అంటూ స్నేహితులు పురం ప్రసాద్, నాయబ్ రసూల్ సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. దాదాపుగా ఇప్పటికీ 700 మందికి రక్తదానాన్ని అందించారు. ఇంకా తన బాధ్యతలు పెరిగాయని భావిస్తూ బ్యానర్‌ని ఏర్పాటు చేసుకుని రైట్ టైంలో రైట్ హ్యాండ్‌ను మేము అందిస్తాము అంటూ మోటోతో రైట్ హ్యాండ్ సొసైటీని ప్రారంభించారు స్నేహితులు పురం ప్రసాద్, నాయబ్ రసూల్. ఇందులో భాగంగా ఇటీవల శారద డిగ్రీ కళాశాలలో రక్త గ్రూప్ లు పరీక్షించి, దాదాపుగా 150 మందికి విద్యార్థులకు గ్రూపు నిర్ధారణ చేశారు. అలాగే పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు 300 మంది విద్యార్థిని విద్యార్థులు రక్త గ్రూపుల నిర్ధారణ పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకునే సహకారాలు అందించిన కళాశాల యాజమాన్యంకు నాయబ్ రసూల్, పురం ప్రసాదులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరేష్ , వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, సబితా, సులోచన శ్రీధర్ మూర్తి, ఫౌండేషన్ సభ్యులు, లక్ష్మణ్ అఖిల్ ల్యాబ్ టెక్నీషియన్ సుందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మహీంద్రాలో జెఎన్‌టియు విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: అల్ట్రాటెక్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మరి యు టెక్ మహీం ద్రా కంపెనీలో పులివెందుల జెఎన్‌టియు విద్యార్థులకు ఉద్యోగవకాశాలు లభించినట్లు ప్రిన్సిపల్ జిఎస్ఎస్ రాజు, వైస్ ప్రిన్సిపల్ ఆర్ రమణారెడ్డిలు తెలిపారు వారు మాట్లాడుతూ ఇక్కడఇంజనీరింగ్ 2022 సంవత్సరం బీటెక్ పూర్తి చేసుకున్న సివిల్ ఇంజనీరింగ్ నలుగురు విద్యార్థులు గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్‌నెస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అలాగే నాల్గవ సంవత్సరం చదువుతున్న మరో ఆరు మంది విద్యార్థులకు టెక్ మహీంద్రా కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఉద్యో గాలకు ఎంపికైన వారిలో పోతిస్, దస్తగిరి, విష్ణువర్ధన్, హరినాథ్, మెహ్రాన్, జ్యోతి, వేమారెడ్డి, శ్రుతి, శ్వేత, జయలక్ష్మిలు ఉన్నార న్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థుల పట్ల వారితో పాటు ప్లేస్‌మెంటు అధికారి డాక్టరు జి మురళి, అసిస్టెంటు ప్లేస్‌మెంటు అధికారిడాక్టర్ సాంబయ్య, అధ్యాపకులు హర్షంవ్యక్తంచేశారు.

విద్యార్థి మృతిపై పలు అనుమానాలు?

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో విధ్యార్థి ఆదివారం విద్యార్థి కళాశాల నుండి బయటికి వెల్లడం పలు అనుమానాలు దారి తీస్తుందని అధికారులు నిర్లక్ష్యమే అని ఇప్పటికే ముగ్గురు విద్యార్థులు బ్రహ్మంసాగర్ ఎడమ కాలువలో పడి మృత్యువాత పడుతున్నారని పలు అనుమానాలు దారి తీస్తున్నాయని ప్రజలు చర్చిస్తున్నారు. దీనిపైన జిల్లా కలెక్టర్, అధికారులు విచారణ చేపట్టి ఆ అధికారులపైన చర్యలు చేపట్టాలని పలువురు ఆరోపిస్తున్నారు. ఆదివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హర్ష దీక్షిత్(19)అనే విద్యార్థి చాపాడు మండలం టీఓ పల్లెకు చెందిన విద్యార్థి కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ సమీపంలోని కాలువలో శవమై తేలడంతో పలు అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యమేనా కళాశాల విద్యార్థు ల ర్యాగింగ్ ఆ అనే కోణంలో ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో కూడ ఇద్దరు విద్యార్థులు చనిపోవడం తల్లిదండ్రులకు కడుపు కోతగా మిగిలిపోతున్నారని ప్రజలు చర్చిస్తున్నారు. కళాశాలకు చుట్టూ కాంపౌండ్ గోడను ఎత్తుకు లేపి, సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి సిబ్బంది పనితీరు మార్చాలన్నారు. దీనిపైన ఉన్నతాధికారులు విచారణ జరిపి అధికారుల నిర్లక్ష్యం వీడాలని విధ్యార్థుల బంధువులు ఆరోపిస్తున్నా రు. కళాశాలలో మౌలిక సదుపాయాలు సరిలేకపోవడంతోనే విద్యార్థులు బయ టికి వెలుతున్నారని సిబ్బంది పనితీరు కూడ మారాలని ఆరోపిస్తున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధిపై చర్చకు అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చలతో నేడు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి అధ్యక్షతన సమావేశాన్న ఏర్పాటుచేయడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మైదు కూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హాజరౌతారని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న ప్రజా సమస్యలపై, గ్రామాలు అభివృద్ధి, రెవెన్యూ శాఖపై అధికారుల సమీక్షా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

కిరణ్‌కుమార్‌రెడ్డితో తులసిరెడ్డి బేటీ

విశాలాంధ్ర-వేంపల్లె: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంటు తులసిరెడ్డి హైదరా బాద్‌లో మంగళవారం బేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ఏపీ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, విజయ్‌కుమార్, వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల నిషేదిత చట్టం ఏమైనట్లో..

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వం పేదలకు అప్పగించిన అసైన్డ్ భూములను ఆక్రమించినా కొను గోలు చేసినా జైలుశిక్ష అనుభవించేలా రూపొందించిన అసై న్డ్ భూముల నిసేదిత చట్టం (పీవోటి 1977) ఏమైనట్లని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసైన్డ్ భూముల నిషేదిత చట్టం కొంత మంది అధికారులు, రాజకీయనాయకులకు చుట్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి సొంతూరిలోనే అసైన్డ్ భూములు వందల ఎకరాల చొప్పున బినామీల పేరుమీద నడుస్తున్నాయన్నాయని, ఇలా బాడాబాబుల గుప్పిట్లోకి అసైన్డ్ భూములు వెళ్లడంతో లబ్దిదారులు నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. ఎక్కడైతే అసైన్డ్ భూములు బినామీల పేరుమీద ఉన్నాయో వాటిని నిగ్గు తేల్చాలని వేలూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల పట్టణ ప్రాంతంలో అడ్డగోలుగా అసైన్డ్ భూములను అక్రమిండంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. అసైన్డ్ భూములను కొంత మంది అధికారుల సహకారంతో ధనికవర్గానికి చెందిన రాజకీయ నాయకులు దర్జాగా అక్రమించడం, కొనుగోలు చేయడం, బినామీ పేర్లమీదకు మార్చడం జరిగిందన్నారు.

ప్రభుత్వం పేదలకు అప్పగించిన అసైన్డ్ భూములు లబ్దిదారులు లేదా వారి వారసులు అనుభవించే విధంగా ప్రభుత్వం అసైన్డ్ భూముల నిషేదిత చట్టం అమలుచేసిందన్నారు. రాజకీయ నాయకులు చేతివాటంతో చట్టానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. కావున ముఖ్యమంత్రి జగన్ జోక్యం చేసుకుని పులివెందుల ప్రాంతంలో ఆక్రమణ, కొనుగోలుకు గురైన అసైన్డ్ భూములను తిరిగి అనుభవం హక్కుగల అసలైన లబ్దిదారులకు అప్పగించాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఓవర్‌హెడ్ ట్యాంకు ప్రారంభం

గడపగడపకు ఎమ్మెల్యే సుధీర్- లంచాలు అడుగుతున్నారా అంటూ ఆరా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని రాణివనం ప్రాంతంలో రూ. 1.05కోట్ల 14వ ఆర్థికసంఘం నిధులతో 4లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, వార్డు కౌన్సిలర్ షేక్ మహ్మద్‌ఆలీ, పార్టీ మండల ఇన్‌చార్జి సురేంద్రారెడ్డితో పాటు జక్కు చెన్నకృష్ణారెడ్డి, దాసరి సూర్యనారాయణరెడ్డి, మహ్మద్‌రఫీ, ఎరికల్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, గఫూర్, కోకోకోలా గౌస్,పెన్నా రషీద్, ప్రశాంత్, ఆర్‌ఎస్ షాహీద్,మగ్బుల్ బాష, వర్రా డేవిడ్, చాంద్‌బాష, శివ టైలర్, కెవి సుబ్బారెడ్డి, గడికోట రశీద్, నిడిజువ్వి రాజారెడ్డి, ఇస్మాయిల్, ఆర్. ప్రతాప్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, కమిషనర్ జగన్నాథ్, ఏఈలు సందీప్, సురేష్‌బాబు, ఆర్‌ఓ గంగిరెడ్డి, మండల ఆర్‌ఐ సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే చైర్మన్‌తో కలిసి ఆ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం పేరిట పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పలుకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై వారిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురిని సంక్షేమ పథకాల మంజూరుకు సంబంధించి ఎవరైనా లంచం అడుగుతు న్నారా అని వాకబు చేశారు.

లంచాల సమస్య లేదని ప్రజల నుండి సమాధానం రావడం గమనా ర్హం. కార్యక్ర మాని కి హాజరైన నేతలను ఆ పార్టీ శ్రేణులు పలువు రు దుశ్శా లువలు, పూల మాలలతో సత్క రించా రు. నాయకుల కు, కార్యకర్తలకు వార్డు కౌన్సిలర్ ఆలీ సారధ్యంలో అల్పాహా రం, తేనేటి విందు ఏర్పాటు చేశారు. బాణాసంచా పేలుళ్లతో నాయకులకు ఘనస్వాగతం లభించింది.

ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగన్ : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల అభ్యున్న తి కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగన్ ప్రభుత్వా న్ని దీవించాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీ సచివాలయం- 2 పరిధిలోని క్రొత్త హీరో హెూండా షో రూం, సూర్య హాస్పిటల్ లైన్, మసీదు వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం సీఎం జగన్ పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో 11 వ డివిజన్ కార్పొరేటర్ కె. శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 'మనబడి నాడు-నేడు" అభివృద్ధి పను ల్లో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రం లోనే ఆదర్శంగా నిలపడంతో పాటు.. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, కార్యాచరణపై.. సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా విద్యాశాఖ అధికారి సి.దేవరాజు, జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించడంలో పాటు వారిలో మానసిక వికాసం, నైపుణ్య, నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య సామర్థ్యం, ఎత్తు, బరువు ప్రమాణాలను.. ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లల్లో మానసిక వికాసం, సామాజిక స్పృహ పెంపొందించేలా విద్యార్థులకు సూక్తులు, జనరల్ నాలెడ్జ్ అంశాలను చదివి వినిపించాలన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ.లు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వయోజన విద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై తక్షణమే స్పందించండి

విశాలాంధ్ర-పులివెందుల: సమస్యలను తక్షణమే స్పందించా లని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు అధికారులకు సూచించారు. పట్టణంలోని పలు ప్రాంతాలను మంగళవారం వారు పర్యటించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ఏ ఒక్క సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైనా సమ స్య ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకెళితే వాటిని సకాలంలో పరిష్కరించేందుకు తాము కూడా కృషి చేస్తామన్నారు. కార్యక్రమం లో వారి వెంట మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి ఉన్నారు.

పోరాటాల ద్వారా భూకబ్జాలను అడ్డుకుంటాం :అఖిలపక్షం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : చింతకొమ్మదిన్నె ఊటుకూరు పొలానికి సంబంధించి మూల వంక దగ్గర బుద్ధ ప్రైవేట్ లిమిటెడ్ వాళ్ళు నిర్మిస్తున్న భావన టౌన్షిప్ అక్రమ భూకబ్జాని ప్రజా పోరాటాల ద్వారా అడ్డుకుంటామని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ భూములను స్వాధీనం చేసుకుంటామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఆధ్వర్యంలో మూలవంక వద్ద జరిగిన బహిరంగ సభలో అఖిలపక్ష నేతలు పాల్గొన్నారు. టిడిపి నుండి నరసింహారెడ్డి, హరిప్రసాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, నగర్ కార్యదర్శి వెంకటశివ, ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు లింగమూర్తి, ఏఐసిసి సభ్యులు జకరయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మార్తయ్యలు మాట్లాడుతూ భావన టౌన్షిప్ నిర్మిస్తున్న భూమి పూర్తిగా ప్రభుత్వాన్నిదని అక్రమ పద్ధతుల్లో రికార్డుల ట్యాంపరింగ్ చేసి స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ముఖ్యంగా 2000 సంవత్సరంలో బుకారి ఎడ్యుకేషనల్ సొసైటీ మెడికల్ కాలేజ్ కోసం జిల్లా కలెక్టర్ కు అప్లై చేసుకున్నప్పుడు ఇది ప్రభుత్వ భూమి అని ఇది ఇవ్వాలి అని అంటే మార్కెట్ రేట్‌కు కొనుక్కోవాలని స్పష్టం చేసినారని, కానీ ఇప్పటివరకు అభూమిని కొన్నట్టు ఎక్కడ రికార్డులు లేవని తెలిపారు. 2000 నుంచి 2021 వ సంవత్సరం దాకా ఎంతమంది ప్రయత్నం చేసినా కూడా అది ఆన్లైన్ కాలేదని, కారణం! ప్రభుత్వ భూమి కాబట్టి అనేది స్పష్టం అని వారు తెలిపారు, కానీ 2020లో బుద్ధ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వాళ్లు కొని 2021 లో ఆన్లైన్ చేయించుకొని 2022లో ఏకంగా లేఔట్ వేసి సెంటు 13 లక్షల కి అమ్మడం అన్నది ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ భూమిని 600 కోట్ల రూపాయలు కోసం అమ్ముకోవడం కోసం అధికారుల సహకరించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఈ బహిరంగ సభలో టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, శివ కొండ రెడ్డి, గంధం మోహన్, మన్సూర్ అక్బర్ సిపిఐ నాయకులు భాగ్యమ్మ ఆర్‌సిపి నాయకులు సి శేఖర్, లక్ష్మీదేవి, ప్రసాద్, రవి, రమేష్, వెంకటేష్, గోవర్ధన్ నాగరాజ్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బహిరంగ సభను జరగకుండా విచ్ఛిన్నం చేయడానికి జిల్లాలోని అధికార పార్టీ పోలీసులను ఉపయోగించి ఆర్పిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డిని తన ఇంటి వద్ద అరెస్ట్ చేసి చెన్నూరు పోలీస్ స్టేషన్ తరలించారు. అక్కడ బహిరంగ సభ ఏర్పాటును పరిశీలిస్తున్న పార్టీ చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి కామ్రేడ్ ప్రసాద్ ను అరెస్ట్ చేసి ఎన్టిపిసి దగ్గర ఉన్న చెక్ పోస్ట్‌లో నిర్బం ధించారు. అయిన వాటన్నింటి పటాపంచలు చేస్తూ పెద్ద ఎత్తున ప్రజల హాజరై భూకబ్జాలను సహించమని హెచ్చరించడం చాలా అభినందనీయమన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

ఆహ్లాదం కలిగించేలా ఆకృతులు ఉండాలి: కలెక్టరు

విశాలాంధ్ర-లింగాల: పర్యాటకుల మనసుకు ఆహ్లాదం కలిగించే ఆకృతులు ఉండాలని కలెక్టరు విజయరామరాజు అన్నారు. లింగాల మండలం పార్నపల్లె సమీపంలో పెంచికల బసిరెడ్డి చిత్రావతి జలాశయం వద్ద రూ.3.6కోట్లతో జరుగుతున్న పర్యాటక పనులను మంగళవాం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా పర్యాటక పనులను ప్రారంభించడం జరుగు తుందన్నారు. పనులలో ఎక్కడా లోపాలు లేకుండా ఆకర్షణీయంగా ఆకృతుల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. సీఎం జగన్ పర్యాటక పనులు ప్రారంభించిన తర్వాత రెస్టారెంటు నుంచి జలాశయాన్ని వీక్షించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పార్కులో చేపట్టిన పనులు ఆకర్షణీయంగా లేని ఆకృతులను, నడక దారులను మార్పు చేయాలని ఆదేశించారు. అలాగే రెస్టారెంటులో ప్రతి విభాగం సందర్శకులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల ఎస్‌ఈ మల్లికార్జునరెడ్డి, ఈఈ రాజశేఖర్, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-ఖాజీపేట : కార్తీకమాసం చివరి సోమ వారం సందర్భంగా నాగనాథేశ్వరస్వామి కొండ భక్తుల తో కిటకిటలాడింది. భక్తులు కొండపై కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా కొండదిగువన ఆలయ చైర్మన్ లక్ష్మిరెడ్డి, ఎపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్రెడ్డి బండలా గుడు పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎమ్మె ల్యే రఘురామిరెడ్డి ప్రారంభించారు. ప్రజలు ఉత్సాహం గా పోటీలను తిలకించారు. గెలుపొందిన ఎడ్ల యజమా నులకు ఆలయ చైర్మన్, ఏపీఐఐసీ డైరెక్టర్ బహుమతులు అందజేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

డ్రిప్ సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఖాజీపేట : నీటి దుబారా కాకుండా మొక్కకు అవసరమైన నీటిని డ్రిప్ పద్ధతి ద్వారా ఇవ్వ వచ్చు.. అందుకే అందరూ డ్రిప్‌ను ఉపయో గించుకోల ని ఏసీ ఎంఐసీ పీడీ రవీంద్రారెడ్డి రైతులకు సూచించా రు. ఖాజీపేటలోని ఎంపీడీఓ భవన్‌లో మండలంలోని వ్యవసాయ సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఏఓ నాగార్జున, హెచ్ఓ రామకృష్ణ, ఎంపీడీఓ శివరామిరెడ్డి పాల్గొన్నారు.

స్పందన వినతులకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-గోపవరం : ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని మండల ప్రత్యే కాధికారి ఎం.నాగరాజు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యా లయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తహసీల్దారు జీవన్ చంద్రశే ఖర్, ఎంపీడీఓ హరినారాయణ, ఏపీఎస్ పీడీసీఎల్ ఏఈ దేవదానం, ఏపీఓ జయచంద్ర పాల్గొన్నారు.

ఘనంగా కార్తీకబోనాలు

విశాలాంధ్ర-గోపవరం : మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలు కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో సామూహిక బోనాలు సమర్పించుకున్నారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కార్తీక బోనాలతో పాటు వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించా రు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటల క్షుమ్మ, మాజీ ఎంపీపీ సరస్వతి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గోప వరం మల్లికార్జునరెడ్డి, ప్రభాకర్రెడ్డి, బి.రమణారెడ్డి, తోడేటివెంకటసుబ్బయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

ముళ్ళ పోదలు తొలగింపు

విశాలాంధ్ర వల్లూరు : మండల పరిధిలోని ఆదినిమ్మాయిపల్లి మిట్టపల్లి పుష్పగిరి రహదారిలో సర్పంచ్ ఇందిరెడ్డి స్వాతి ఆధ్వర్యంలో ముళ్ళ పొదలను మంగళవారం తొలగించారు. పుష్ప గారికి వెళ్లే దారిలో ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా ఉన్న కంప చెట్లు వల్ల పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడేవారు. ఈ విషయం తెలుస్తున్న సర్పంచ్ రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల పొదలు పంచాయతీ సిబ్బందితో తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కేశవ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లారీ బీభత్సం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పట్టణ ప్రధాన రహదారిలో సోమవారం రాత్రి గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద అతి వేగంతో వచ్చిన లారీ బీభత్సం సృష్టించింది. రోడ్డు మధ్యలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఢీకొట్టడంతో విగ్రహం పూర్తిగా ధ్వంసం అయింది. అంతే వేగంతో రోడ్డు పక్కన పార్కు చేసి ఉన్న కారు, రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టిన అనంతరం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారాన్ని ఢీకొని లారీ ఆగింది. ఆ సమయంలో రోడ్డుపై ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు లారీ డ్రైవర్‌ని పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు. తాగిన మైకంలో వాహనాన్ని అతివేగంగా నడపడం ప్రమాదానికి దారితీసిందని దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఎల్లటూరు చంద్రశేఖర్‌కు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : వైవీయూ రసాయన శాస్త్ర శాఖ పరిశోధన విద్యార్థి ఎల్లటూరు చంద్రశేఖర్‌కు వైవీయూ డాక్టరేట్ ను ప్రకటించింది. చంద్రశేఖర్ ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ద్వారా రీసెర్చ్ ఫెలోగా ఎంపికై వైవీయూ లో పరిశోధక విద్యార్థిగా చేరారు. రసాయన శాస్త్రం శాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఎల్.సుబ్రమణ్యం శర్మ పర్యవేక్షణలో "ఎలక్ట్రోఆక్సిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ ఆర్గానిక్ మాలిక్యూల్స్ ఆన్ గ్రాఫెన్-బేస్డ్ నానోకాం పొజిటీస్ ఫర్ ఫ్యూయల్ సెల్ అప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన చేశారు. వైవీయు వీసీ ఆదేశాల మేరకు నియమితులైన నిపుణుల బృందం ఎల్లటూరు చంద్రశేఖర్ రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయ నం చేసి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ నిర్ధరించారు. ఈ మేరకు అతనికి సంబధించి డాక్టరేట్ ప్రొసీడింగ్స్‌ను వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి డా. ఎన్.ఈశ్వరరెడ్డి జారీ చేశారు.

ఆర్టీపీపీలో కొనసాగుతున్న ఉద్యమం

వర్షంలో సైతం దీక్షలు- 163 జీవో ఒక పరిశ్రమకే పరిమితమా- జేఏసీ నేతల సూటి ప్రశ్న

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల పరిధిలోని రాయల సీమ థర్మ ల్ విద్యుత్ కేంద్రం లో (ఆర్టీపీపీ) కార్మికుల నిరసన ఉద్యమం కొనసాగు తోంది. నెల్లూరు జిల్లా కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న కొంత మంది కార్మికులను 163 జీవో ద్వారా రెగ్యులర్ చేసి 39 మందిని ఆర్టీపీపీకి బదిలీ చేసిన నేపథ్యంలో కొన సాగుతున్న నిరసన కార్యక్రమాలు మంగళ వారం కూడా సాగాయి. ప్రాంతీయ జేఏసీ ఆధ్వర్యంలో పవర్ హౌస్ ద్వారా ఎదుట కాంట్రా క్టు కార్మికులు ఉదయం 8.30 నుండి రెండు గంటల పాటు ధర్నా నిర్వహించగా 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ వద్ద భూ నిర్వాసితులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. పవర్‌హౌస్ గేటు వద్ద జరిగిన ధర్నాలో కాంట్రాక్టు కార్మికులతో పాటు ఏఐటీయూసీ నాయకులు పొన్నా శివయ్య, శేఖర్, 1535 యూనియన్ నాయకులు రమణయ్య, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ 163 జీవో ఒక పరిశ్రమకే పరిమితం చేయడం దారుణమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆర్టీపీపీ లో కాంట్రాక్టు కార్మికు లుగా పనిచేస్తున్న వారి ని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ వద్ద కొనసాగిన దీక్షా శిబిరంలో భూ నిర్వాసితులు మాట్లాడుతూ తాము పరిశ్రమ ఏర్పాటుకు భూములు దారాదత్తం చేసి ఉపాధి కోల్పోయామని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. తాము చేపట్టిన నిరసన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని వెంటనే న్యాయంచేయాలని వారు కోరారు. కాగా మంగళవారం మధ్యాహ్నం నుండి ఈ ప్రాంతంలో వర్షం కురుస్తున్నప్పటికీ కార్మికులు అకుంఠిత దీక్షలో అలాగే తమ దీక్షలను కొనసాగించారు. మొదటిరోజు దీక్షలలో తులసి, మాతమ్మ, సుజాత, హరిష, రాజేశ్వరి కూర్చోగా కార్యక్రమంలో పొన్నా శివ, శంకర్‌రావు, సానా, నందకిశోర్, లోకేశ్‌రెడ్డి, సానా రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-బి.కోడూరు : సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. ఈ సోమవారం మండలంలోని తుమ్మల పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ దావీదు, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ యోగానందరెడ్డి, సర్పంచ్ రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్లు శేషారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, తిరుపతిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు రామి రెడ్డి, పోలిరెడ్డి, సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఈ క్రాఫ్ రశీదులు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు, తిప్పలూరు గ్రామాల సచివాలయాల పరిధిలో మంగళవారం వ్యవసాయశాఖ అధికారు లు పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులు సాగుచేసిన పంటలకు సంబంధించి ఈ క్రాఫ్ రశీదులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఇప్పటి వరకు ఈక్రాఫ్ రశీదులు పంపిణీ చేసే విధానం లేదని తాజాగా ఆయా రైతులకు రశీదులను స్వయంగా అందజేయడం జరుగుతోందన్నారు. అలాగే చరవాణిలకు ఎస్ఎంఎస్ ద్వారా కూడా వివరాలు పంపడం జరుగుతోందన్నారు. ఆయా గ్రామాల వెలుపల ఉన్న సదరు రైతులు అక్కడి రైతు భరోసా కేంద్రాల వద్ద వ్యవసాయ సహాయకుల ద్వారా ఈక్రాఫ్ రశీదులను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల సిబ్బందిపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : వైయస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలోని గురుకుల పాఠశాల నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి హర్ష దీక్షిత్ ఆదివారం నుండి కనబడ కుండా పోయి మంగళవారం కలసపాడు మండ లం కొండపేట తెల్లపాడు తెలుగంగ కాలువలలో కొట్టుకుపోతున్న సమయంలో స్థానికులు గుర్తించా రు. దీనికి కారణమైన వారి అందరిపైన వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు అన్నారు. గతంలో కూడా ఇద్దరు విద్యార్థులు గల్లంతయిన ఎలాంటి చర్యలు తీసుకోవ డం చాలా బాధాకరమైన విషయమన్నారు. విద్యార్థుల మృతికి ప్రిన్సి పాల్ బాధ్యత వహించి జిల్లా అధికారులు యంత్రాంగం వరస ఘటనలు జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకుపోవడం దారుణమన్నారు. వెంటనే కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఈ విషయం పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ న్యూఢిల్లీ వారికి మానవ హక్కుల కమిషన్‌కు, సీఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు.

పరిశుభ్రత ఎక్కడ ఉంటే అక్కడే ఆరోగ్య భద్రత

విశాలాంధ్ర-తొండూరు: పరిశుభ్రత ఎక్కడ ఉంటే అక్కడ ఆరోగ్య భద్రత ఉంటుందని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయ న్నారు. సీజన్‌కావడంతో వర్షాలు రావడం మంచిదేనని, అయితే వర్షపునీరు ఎక్కడా నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వర్షపునీరు నిల్వ ఉంటే అక్కడ దోమలు కూడా సంతోనోత్పత్తి చెందుతాయన్నారు. తద్వారా వివిధ రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. చిన్నారులు, వృద్ధుల ఆరోగ్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండటానికి ఆరోగ్య సూత్రాలను పాటించాలని కిశోర్ కోరారు.

ముఖ్యమంత్రి తక్షణమే ప్రజలను క్షమాపణ కోరాలి

విశాలాంధ్ర కమలాపురం : ముఖ్యమంత్రి తక్షణమే ప్రజలను క్షమాపణ కోరాలి. కడప జిల్లా టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌భాషా అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ మొన్న హిందువులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి మాలధారణ చేసి మండలం రోజుల పాటు దీక్ష చేసే వారిని సైతం రానియ్యలేదు, ఇప్పుడు ముస్లిం మహిళలు తమ సాంప్రదాయాల ప్రకారం బుర్ఖాలు వేసుకోవడం సహజమే, అయితే ఇపుడు ముస్లిం మహిళల బుర్ఖాలు కూడా తీసేసిరమ్మని చెప్పడమే కాక తీయించారు. ఇదేం ఖర్మ ఇదంతా పోలీసు భద్రతా లేక అభద్రతాభవమా రాష్ట్ర ప్రజలకు ఇదేం ఖర్మ అని ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా విమర్శిస్తూ తక్షణమే ముఖ్యమంత్రి ప్రజలకుక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలందరి ఆత్మీయుడు వైఎస్ జగన్

విశాలాంధ్ర-చక్రాయపేట : రాష్ట్ర ప్రజలందరికీ ఆప్తుడు, ఆత్మీయుడు, అభిమానవంతుడు ఎవరైనా ఉన్నారంటే అది మన ముఖ్యమంత్రి జగనన్నేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని సురభి గ్రామం రెడ్డివారిపల్లె, మాల పల్లె, మహబూబ్ నగర్, కుప్పగుట్టపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాడా ఓఎస్టీ అనిల్‌కుమార్ రెడ్డితో కలిసి నిర్వహించి మాట్లాడారు. పాదయాత్రలో రాష్ట్ర ప్రజలు పడుతున్న అవస్థలను చూసిన జగనన్న వారికి అండగా నిలబడి సంక్షేమ పథకాలతో ఆదుకోవాలని భావిం చి.. అధికారంలోకి రాగానే ప్రభుత్వ సంక్షేమ పథకా లను అమలు చేశారన్నారు. ప్రస్తుతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి చూస్తే ప్రజల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తు న్నాయన్నారు. ఏ గడప తొక్కినా జగనన్న తమకు ఆప్తుడు ఆత్మీయుడు అనేలా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

కృష్ణకిశోర్‌రెడ్డి సేవలు ప్రశంసనీయం: చైర్‌పర్సన్ ఉషారాణి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల గ్రంధాలయ లైబ్రేరియన్ కృష్ణకిశోర్‌రెడ్డి సేవలు ప్రశంసనీయమని గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి కొనియాడారు. స్థానిక గ్రంధాలయంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చినందుకు మంగళవారం కడప వైఎస్సార్ ఆడిటోరియంలో ఘనంగా సన్మానించా రు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన గ్రంధాలయ వారోత్సవాలలో కృష్ణకిశోర్‌రెడ్డి సమర్థంతంగా నిర్వహించడం అభినందనీయమన్నా రు. తనను సన్మానించినందుకు చైర్‌పర్సన్ ఉషారాణి, కార్యదర్శి అమీరుద్దీన్, ప్రత్యేకించి తనకు తోడ్పాటు అందించిన వేముల మండల వైసీఈ పరిశీలకులు రాము, సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు కృష్ణకిశోర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

సీజ్ చేసిన వాహనాలకు వేలం పాట

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో స్టేషన్ యందు వై.ఎస్.ఆర్ జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ కేసులలో సీజ్ చేసిన రెండు మోటర్ సైకిల్ వాహనా లను బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపా రు. ఆయన మాట్లాడుతూ వేలం పాటలో ఔత్సాహికులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం వారి నిర్ణయించిన ధర రూ.10వేలు కాగా రూ.13,500 ధర పలికింద న్నారు. జీఎస్‌టి రూ.2430లు అదనంగా వసూలు చేసినట్లు వెల్లడించారు. వేలం పాటలో సిబ్బంది పాల్గొన్నారు. వేలంపాటకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠంలో ఉండే పోలేరమ్మ అమ్మవారి గుడి మరియు ఆంజనేయ స్వామి గుడి, ఈశ్వరిదేవి, అమ్మవారి గుడి, బ్రహ్మంగారి గుడి దగ్గర ఉండే యాచకులకు ప్రొద్దుటూరు ప్రాణదాత సేవాసంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ప్రాణదాత సేవాసంస్థ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠంలో ఉండే బ్రహ్మంగారి గుడి, అమ్మవారి గుడి దగ్గర ఉండే యాచకులకు, వికలాంగులకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. ఈ దుప్పట్లను స్పాన్సర్ చేసిన దాత టింకరింగ్ ఆచాకి అని, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దివి నాగరాజు, నారాయణ రెడ్డి, చంద్ర జనసేత తదితరులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ పోరుబాట

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టి.ఎన్.ఎస్.ఎఫ్ కమిటీ కడప ప్రకాష్ నగర్ లో ఉన్న ఇంటిగ్రేటెడ్ బిసి హాస్టల్‌లోకి వెళ్లి హాస్టల్ టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ ఆధ్వర్యంలో తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు హాస్టల్‌ని పర్యవేక్షణ చేసి విద్యార్థులతో ముఖ ముఖిగా మాట్లాడం అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని సరైన వసతులు విద్యార్థులకు కల్పిచడం లేదని హాస్టల్లో మురుగు దొడ్ల పరిశు భ్రంగా లేకపోవడం, వసతుల సంక్రమంగా లేక పోవడం, ఈ ప్రభుత్వం నుండి ఎటువంటి కాస్మిటిక్ చార్జీలు ఇవ్వడం లేదు అని విద్యార్థులు వాపోయారు. బోజనాలు కూడా నాసిరకంగా ఉంది అని తెలియజేసారు. ఇక్కడ సమస్యలు ఉన్నవి విద్యార్థులు ఎవరికి అయిన తెలియజేస్తే హాస్టల్ లోని అధికారులు విద్యార్థులకు టిసి ఇచ్చి పంపిస్తేస్తామని ఇక్కడ సమస్యలు తెలియకుండా విద్యార్థుల కు బెదిరింపు దొరిణిలు చేస్తున్నారన్నారు.ఈ హాస్టల్లో సమస్యలు చాలా ఉన్నాయి అని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అన్ని వసతులు కల్పించాలని విద్యార్థులు కోరారు. అలాగే మేము విద్యార్థుల కు పెట్టె బోజనాలను పరిశీలించడం జరిగింద న్నారు. హాస్టల్ విద్యార్థులను అన్ని రకాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఆదుకోవాలని మంచి వసతులు హాస్టల్లో కల్పిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్. కడప పార్లమెంట్ నాయకులు అఫ్జల్, నగర అధ్యక్షుడు అనిల్, ఇల్లూరు ఓబులేష్, రాయుడు, బిల్లా నవీన్, పాల్గొన్నారు.

జగనన్న హౌసింగ్ కాలనీ పనులను వేగవంతం చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులలో ఎంతో ప్రతిసా త్మకంగా చేపట్టి న జగనన్న హౌసింగ్ కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ విజయరామరాజు ,ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిలు సూచించారు. మంగళవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో హౌసింగ్ నిర్మాణ పనులకు సంబంధిం చి రాప్తాడు ఎమ్మెల్యే పొట్లదుత్తి ప్రకాష్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ నిర్మాణ పనుల్లో వేగాన్ని పెంచాలన్నారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు తాగు నీరు డ్రైనేజీ తదితర విషయాలపై వారు చర్చించారు అనంతరం ఆర్అండ్‌బి అతిథి గృహంలో మోడల్ టౌన్‌లో బాగా జరుగుతున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ విజయరామరాజు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ లో భాగంగా 26 అంశాలకు సంబంధించి పనులు ఏఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారు లను కాంట్రాక్టర్లను అడిగి తెలుసు కున్నారు . ఆర్టీసీ బస్టాండ్ నగరవనం ,సిటీ సెంటర్ ,రింగ్ రోడ్ ఉలిమెల్ల చెరువు ,తదితర అభివృద్ధి పనులపై ఆయన ఆరాతీశారు. నిధులకు సంబంధించి రాజీ పడకుండా పనులు నిర్మించాల న్నారు. ముఖ్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి డిసెంబర్‌లో పులివెందుల పర్యటనకు వచ్చే నాటికి ఆయన చేతులమీదుగా ప్రారంభించే విధంగా పూర్తిచేయా లని ఆదేశించారు. కార్యక్రమంలో పాడా ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి ,మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పురపాలక చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, తహసిల్దార్ మాధవ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజమైన ముంపు బాధితులకు పరిహారం అందలేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 1994లో ముంపు గ్రామాల లో సంబంధించిన నష్టపరిహారం కొంతమందికే అందించడం జరిగింది, మరి కొంతమందికి ఇవ్వ లేదని ముంపు బాధితులు పేర్కొన్నారు. మంగళవారం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అట్లూరు మండలం,గొల్లపల్లి గ్రామ సోమశిల ముంపు వాసులకు 2013లో కొంతమందికి కొంత మంది నష్టపరిహారం చెందిందని అన్నారు మిగిలిన నష్టపరిహారం కోసం రైతులు ప్రయత్నాలు చేసుకుంటే కొంతమంది అధికారులను తప్పు దోవ పట్టించేందుకు ప్రయత్నా లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి వాస్తవమైన ముంపు వాసులకు నష్టపరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కొంతమంది పరిహారం రానియకుండా అధికారులను, రైతు లను బెదిరింపు ధోరణికి గురిచేస్తూ అధికారు ల విధులకు ఆటంకం కల్పిస్తున్నారని తెలిపా రు. అటువంటి వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకో నమని అధికారులను కోరారు. వెంటనే నిజమైన ముంపు వాసుల కు రావాల్సిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమం లో సింగన నాగిరెడ్డి, పాల కొండు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి నిరంతరం కృషి

విశాలాంధ్ర - మైలవరం : మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డిలు తెలిపారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని జి. ఉప్పలపాడు గ్రామంలో వెలసిన అభ యాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఎంపిపి దంపతులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు ద్వారా అభివృద్ధి చేస్తున్నారని కాని ప్రతిపక్షం నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహకారంతో మండలములో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషా లతో ఉండేలా చూడాలని అలాగే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ కావాలని భగవంతుడిని కోరుకున్నట్లు చెప్పారు.

మానసికంగా దృఢంగా ఉండాలి

విశాలాంధ్ర-లింగాల: ప్రతి ఒక్కరూ మానసి కంగా దృడంగా ఉండేందుకు ప్రయత్నించాలని మానసిక వైద్యనిపుణులు సుమతి, అనిత, మౌళాలిలు అన్నారు. లింగాల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో మంగళవారం వారు వైద్యసిబ్బందికి మానసిక ఆరోగ్యంపై అవగా హన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ ఒత్తిడి వల్ల మనిషికి కలిగే నష్టాలను గురించి వివరించారు. అలాగే ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం చేయాల న్నారు. పనిచేసే సమయంలో ప్రశాంతంగా ఏకాగ్రత పాటించాల న్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుభాషిణి, సీహెచ్ ఓ శివ రామ్, సూపర్‌వైజర్లు కుసుమకుమారి, ఆయిశాబేగం పాల్గొన్నారు.

వడ్డెరలు అభివృద్ధి చెందాలి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మైదుకూరు : వడ్డెరలంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు లోని తెలుగుగంగ కాలనీలో సోమవారం నియోజకవర్గంలోని వడ్డెరలు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సింగిల్‌విండో చైర్మన్, మండల కోఆప్షన్ సభ్యుడు, సర్పంచ్ తదతరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

నివాసం ఎలా వుండేది?

ప్రాణాంతకరవ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-నందలూరు :: చెత్తతో నిండి వున్న ప్రదేశంలో నివాసం ఎలా వుండేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయితీలోని ప్రధాన రహదారి నందు కొన్ని సంవత్సరాల నుండి చెత్త పేరుకుపోయి పందులు స్వైర విహారం చేస్తుండడంతో దుర్గంధం వస్తోందని, దానితోపాటు దోమలు ఎక్కువైపోయాయని స్థానికులు వాపోతున్నారు. సీజన్ వ్యాధులకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన పంచాయితీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ జ్వరాలు కూడా ఎక్కువై చికిత్స కోసం పట్టణాలలోని పెద్ద ఆసుపత్రులకు వెళుతున్నారని, అధికారులు ఎటువంటి చలనం లేకుండా వుండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చెత్తను ఎత్తివేయాలని ఇన్‌ఛార్జ్ ఈవోఆర్‌డి ప్రసాద్‌ను కోరినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా చెత్తను ఎత్తివేసి బ్లీచింగ్ వంటి రసాయనాలు చల్లి దుర్గంధం లేకుండా చూదాలని, సీజనల్ వ్యాధులతో పాటు ప్రాణాంతకరమైన డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టేందుకు అధికారులు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

డాక్టర్ ఉషకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పెనగలూరు : పెనగలూరు పీహెచ్సీలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఉషాకు పీజీ సీటు రావడంతో ఆస్పత్రి సిబ్బంది సోమవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన తహసీల్దార్ శ్రీధర్ రావు, ఎంపీడీఓ వరప్రసాద్, డాక్టర్లు కౌశిక్, నిమృచ్చి, అశ్విన్ చంద్రలు మండలంలో డాక్టర్ ఉషా చేసిన సేవలు గురించి కొనియాడారు. కరోనా కాలంలో ధైర్యంగా రోగులకు వైద్య సేవలందించి ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సురేంద్ర, పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-సంబేపల్లె : చిన్ననాటి నుంచే విద్యార్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకుని సామాజిక స్పృహ, మానవతా విలువలతో మెలగాలని ప్రముఖ న్యాయవాది ప్రభాకర్రెడ్డి కోరారు. సంబేపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో చట్టం-న్యాయంపై సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్నాయన్నారు. విద్యార్థులందరూ దురాల వాట్లకు దూరంగా ఉండి అంకితభావం, క్రమశిక్షణతో బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం చట్టం, న్యాయం, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, ఎఫ్ఎస్ఐఆర్ వంటి లీగల్ విషయాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి గజమాలతో ఆహ్వానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓబులవారిపల్లి మండలంలో మంగళవారం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కు గజమాలతో మండలాధ్యక్షురాలు చీర్ల నాగమ్మ, వైసిపి రాష్ట్రప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వానం పలికారు. స్థానిక వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

నూతన సచివాలయాలు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: పురపాలక పరిధిలోని అమ్మవారి శాల వీధిలో గల నూతన సచివాలయాన్ని, అలాగే ఆర్డిఓ కార్యాలయం వద్ద గల సచివాలయాలను ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తించాలని తెలిపారు. వాలంటీర్ల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని అన్నారు. సచివాలయం ద్వారా అందించే సేవలు నిర్ణీత గడువులోగా ప్రజలకు చేరవేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్లు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

టెన్నికాయిట్ జిల్లా జట్లు ఎంపిక



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పాఠశాల క్రీడా సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు టెన్నికా యిట్ యు-14, 17 బాల బాలికల జిల్లా జట్లు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా జాయింట్ సెక్రటరీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాసాపేట ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎంపికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు.

పులి కోసం అటవీ అధికారులు గాలింపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సుండుపల్లి-సంబేపల్లి మండలాల సరిహద్దులోని పెండ్లి గుండ్లు అటవీ ప్రాంతంలో అటవీ అధికారులు, సిబ్బంది పులి సంచారం ఆనవాళ్ళ కోసం మంగళవారం విస్తృతంగా గాలింపు చేపట్టారు. సంబేపల్లి మండలం దుద్యాల వడ్డేపల్లికు చెందిన మేకల కాపరి రామాంజులు తన మేకల మందపై సోమవారం పులులు దాడి చేసి రెండు మేకలను చంపివేశాయని పులులను చూశానని గ్రామస్థులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయవరం డిప్యూటీ రేంజ్ అధికారి రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి మేకల కాపరి రామాంజులను వెంటపెట్టుకొని పులి సంచరించిన ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. ఈ సంధర్బంగా పులి సంచరించినట్లు ఎక్కడా ఆనవాళ్లు లభించలేదని రాయవరం రేంజ్ అధికారి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు అటవీ ప్రాంతంలో గడ్డి ఎక్కువగా పెరిగిందని దీంతో పులి అడుగుల జాడలు తెలియడం కనిపించకపోవచ్చన్నారు. . మేకల కాపరి చూపించిన ప్రాంతాలతో పాటు అనుమానం ఉన్న పలు ప్రాంతాలలో గాలింపు చేపట్టామని అయితే ఎలాంటి ఆనవాళ్లు కనబడలేదన్నారు. అటవీ ప్రాంత పరిసర గ్రామాల ప్రజలు అటవీ సమీప ప్రాంతాల్లోకి వెళ్లరాదని ఏదైనా అటవీ జంతువుల సమాచారం ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న సిఎం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తూ సంక్షేమ రథసారధిగా నిలిచారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. మంగళ వారం ఓబులవారిపల్లి మండలంలోని లింగిరెడ్డిపల్లి, వాసుదేవపురం, చిన్నంపల్లి హరిజనవాడ, అరుంధతివాడ తదితర గ్రామాలలో సర్పంచ్ సుబ్బరాజు, మండలా ధ్యక్షురాలు చీర్ల నాగమ్మ, రాష్ట్రప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్ అధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు బాధ్యత ప్రభుత్వానిదేనని పెర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలతో ప్రతి పక్షాలకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. ఏపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, జెడ్పిటిసి లక్ష్మినరసయ్య, తాహశీల్దారు పీరుమున్ని, ఎండిఓ విజయరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ వైవి సుబ్రమణ్యం, వైసిపి నాయకులు ప్రతాప్, శివారెడ్డి, శంకరయ్య, గల్లా శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫైబర్ సిలిండర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -రామాపురం : ఫైబర్ సిలిండర్ ను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని ప్రభాకర్ ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సివి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ లోని మూల స్థానములేశ్వర స్వామి శివాలయంలో మంగళవారం లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ కమిటీ ఆవుల సునీత చేతుల మీదుగా కస్టమర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఐఓసీఎల్ ఇండే న్ గ్యాస్ 10 కిలోల సిలిండర్లు ధర రూ 3600 రూపాయలు మాత్రమేనని అవి అందుబాటులోకి తెచ్చాయన్నారు. శ్రీ ప్రభాకర్ ఇండే న్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సివి సుబ్బారెడ్డి తనపై అభిమానంతో కస్టమర్లకు తొలి 10 కిలో సిలిండర్లు కస్టమర్లకు తన చేత పంపిణీ చేయించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి కస్టమర్ రెండవ సిలిండర్ గా 10 కిలోలు సిలిండర్ ను వినియోగించుకోవలని అన్నారు. ఈ సమావేశంలో మూల స్థానములేశ్వర స్వామి ఆలయం ట్రస్ట్ చైర్మన్ చలమారెడ్డి మేనేజర్ రమణారెడ్డి. రంగారెడ్డి .ఈశ్వరమ్మ. శివ. ధనంజయరెడ్డిలు ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-చిట్వేలి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బహుమతుల ప్రధాన ఉత్సవం జరిగినట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఏ కృష్ణ మూర్తి తెలిపారు. ఈ ప్రధానోత్సవం చిట్వేలి శాఖ గ్రంథాల నిర్వహకులకు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గతవారంగ్రంథాలయ శాఖ నిర్వహించినవ్యాసరచన చిత్రలేఖన పోటీలు ఈ పోటీల్లో వ్యాసరచనలో సీనియర్ విభాగంలో డి. శివాజీ ఏ స్పందన చైత్ర, ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు, జూనియర్ విభాగంలో ముజాహిద్, పసుపుల యజ్ఞధర్, పి.లక్ష్మీ త్రివేణి, ప్రతమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, చిత్రలేఖనం సీనియర్ విభాగంలో ఏ. స్పందన, శివాజీ, భాగ్యలక్ష్మి, ప్రతమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, జూనియర్ విభాగంలో పి. విష్ణు ప్రియ, శ్యామ్ రాజ్, లక్ష్మీ జెసిత, ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు పొందారని, కన్సోలేషన్ బహుమతులు ప్రతి విభాగంలో ఐదు మంది చొప్పున 20 మందికి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డేవిడ్ ప్రసాద్, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్, దుర్గరాజు మొదలగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామంలో రేషన్ ఇవ్వాలి

మాలేనత్తం గ్రామస్తులు నిరసన

విశాలాంధ్ర - రామసముద్రం : మా గ్రామంలోనే రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని రామసముద్రం మండలం, మాలేనత్తం గ్రామస్తులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలేనత్తం ప్రభుత్వ చౌక దుకాణాన్ని ఎం.రామచంద్రారెడ్డి భార్య రాధమ్మ పేరున నడుపుచున్నారని, కానీ వాలంటీర్లు మారినారని, అందువలన మీరు మూగ ఎర్రప్పల్లె గ్రామమునకు వెళ్లి అక్కడ బియ్యము, మిగిలిన వస్తువులు తెచ్చుకొమ్మని మేము ఇక్కడ అనగా మాలేనత్తం నందు బియ్యము ఇచ్చేందుకు అనుమతి లేదని చెబుతున్నారన్నారు. మా గ్రామం నుండి మూగ ఎర్రప్పల్లెకు దాదాపు 2 కిలోమీటర్లు ఉంటుందని, ఒడిదుడుకులు, గుంతల రోడ్డు కలదని, పైగా మా గ్రామంలో చౌక దుకాణము వుండి మేమందరమూ పొరుగూరికి వెళ్లి సరుకులు తెచ్చు కోవాలంటే మా గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మా సమస్యలను దృష్టిలో ఉంచుకొని గ్రామములో కల చౌకదుకాణము నందు మాకు సరుకులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : ఏపీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాలలో జరగబోవు పాదయాత్ర రూట్ మ్యాప్ గురించి కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వహిం చడం జరిగింది. మదనపల్లి నియోజకవర్గం మరియు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా నుండి ఏపీసీసీ వైస్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. డిసెంబర్ 17వ తేది నుండి రాయలసీమలో పాదయాత్ర చేయడానికి అధిష్టానం దిశానిర్దేశం చేసింది. ఇప్పటికే రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రకు కనీవినీ రీతిలో స్పందన లభిస్తోందని, అదే స్ఫూర్తితో రాయలసీమ జిల్లాల పాదయాత్రను విజయవంతం చేద్దామని వారు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఓబీసీ జాయింట్ కోర్డినేటర్లు నాగూర్ వల్లి, ఎం.వేమయ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్, రెడ్డిబూ, జబీవుల్లా, నాసిర్ , రామసముద్రం కిట్టు, ఖాదర్ బాషా మరియు శీనా, మదనపల్లి రూరల్ మైనారిటీ ప్రెసిడెంట్ సయ్యద్ బాషా, మన్సూర్ అలీ ఖాన్, మహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మసముద్రం గ్రామపంచాయతీ దేవలాల మిట్ట చంద్ర మౌలేశ్వర స్వామి ఆలయంలో మంగళవా రం అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అన్నదాన కార్యక్రమం వెంకటరమణ, రెడ్డమ్మ కుటుంబీకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈరోజు అన్నదానం నిర్వహించడం భగవంతుడి అనుగ్రహం అని ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ తెలిపారు. ప్రతిరోజు ఎంతో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మాలధారణ భక్తులు, గోవింద మాల ధారణ భక్తులు, స్థానికులు సుమారు 400 మంది పాల్గొన్నట్లు తెలిపారు. దాతల సహకారంతో ప్రతిరోజు స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం భగవంతుడు ఇచ్చిన వరమని తెలిపారు. మండలంలోని మాలాధారణ భక్తులు భోజనానికి ప్రతిరోజు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, రమణయ్య, సుబ్రహ్మణ్యం, భరత్, చంద్ర, వినోద్, పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాల డిటిడబ్ల్యూఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను హాస్టల్ ను డిటిడబ్ల్యూఓ అప్పలాం మంగళవారం. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ భోజనం రుచికరంగా ఉందా లేదా అనిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు గ్లాసులూ, ప్లేట్లు అందజేశారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పది పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తే ఉపాధ్యాయులకు అవార్డులు వచ్చేలా చూస్తామన్నారు. అనంతరం హాస్టల్ గదులను తనిఖీ చేశారు. అలాగే స్టాక్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ సురేష్, ప్రిన్సిపాల్ చలపతి, పాల్గొన్నారు.

పొలంబడిలో రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నల్ల గుట్టపల్లి యూనిట్, బి.రాచపల్లిలో రైతు ఎం.మాధవి వేరుశనగ పొలంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రకృతి వ్యవసాయ ఎంటిలు మధుకర్. వెంకటరమణ. శ్రీనాథ్ రెడ్డి అన్నారు. వారు వేరుశెనగ పంటలో గమనించిన అంశాలు గురించి, పొలంబడి గ్రూప్ ల ద్వారా ఒక్కొక్క గ్రూప్ సభ్యుల పొలంలో గమనించిన అంశాలు గురించి తెలియ చేశారు. ఈ పంటలో గమనించిన అంశాలు ఆకుమచ్చ, ఆకుముడత, పొలములో కలుపు మొదలైన అంశాలు గురించి వాటికీ సమర్థవంతమైన పరిస్కారాలు వారు వివరించారు. ఈ పొలంలో ఆకుముడతకు వేపాకు ద్రావణం, ఆకుమచ్చ కు పుల్లటి మజ్జిగ కొట్టాలని తెలిపారు. ఈ పొలంబడి పంట మొదలు కొని ప్రతి మంగళవారం పంట అయిపోయే వరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎల్ 1 వెంకట్రాంరెడ్డి, సుధాకర్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ మహిళలు, లీడ్ ఫార్మర్, పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే లయన్స్ క్లబ్ సేవా నినాదం

విశాలాంధ్ర-నందలూరు :: నిరంతర సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్నటువంటి నందలూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కుర్రా మణి యాదవ్ కుమారులు కుర్రా మురళీకృష్ణ మరియు కుర్రా వంశీకృష్ణల జన్మదినం సందర్భంగా ఇవాళ నందలూరు రైల్వే గేటు ఆవరణంలో పేదలకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుర్రా మణి యాదవ్ మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడమే లయన్స్ క్లబ్ సేవలలో ప్రథమ కర్తవ్యం, నినాదం అని తెలుపుతూ ఇటీవల లయన్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో పలువురు పేదలు విరివిగా పాల్గొని అల్పాహారాన్ని ఆరగించి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నరసింహులు, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్యామన బోయిన గురు ప్రసాద్, లయన్స్ క్లబ్ మెంబర్షిప్ చైర్ పర్సన్ కొత్తపల్లి రాజా చారి, రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు, గొబ్బిళ్ళ మణి (అడ్వకేట్), దుర్గయ్య, పాటూరు రమేష్, ధర్మ తేజ, పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర - రాజంపేట: కౌన్సిలర్లు ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు కృషి చేయాలని శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేం దుకు కృషి చేయాలని తెలియజేశారు. పట్టణాభివృద్ధికై చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సభ్యులతో చర్చించారు. మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీని సమస్యలు లేని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మసలుకోవాలని సూచించారు. పాలకవర్గం ఎన్నికై నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి, మునిసిపల్ కమిషనర్ ఎం.జనార్దన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ ప్రారంభోత్సవంలో మేడా, ఆకేపాటి

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ కూడలిలో మంగళవారం ఎమ్మెల్యే మేడా మల్లి ఖార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లు పాత బస్టాండ్ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ లను శిలాఫలకం ఆవిష్కరణ చేసి పూజా కార్యక్రమాలతో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. పట్టణంలో పెరుగుతున్న రద్దీని నియంత్రించేందుకు ఈ ట్రాఫిక్ సిగ్నల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని.. వాహనదారులు నేటి నుంచి నిబంధన లను అనుసరించి ట్రాఫిక్ నియంత్రించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, కమిషనర్ ఎం.జనార్దన్ రెడ్డి, పట్టణ సీఐ నరసింహారావు, ఎస్సై లక్ష్మీప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తుపాకుల అశోక్ కుమార్, డొంక సురేష్, వైఎస్ఆర్సిపి నాయకులు వడ్డే శ్రీనివాసులు, మీసాల వెంకటసుబ్బయ్య, వడ్డే రమణ, శ్రీరాములు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని గోరాన్ చెరువు - గాలివీడు గ్రామాల సరిహద్దులో వెలసిన అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం గోరాన్ చెరువు గ్రామ పరిధిలోని అక్రమ లేఔట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో వెలసిన అక్రమ లేఔట్లు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వేయడం రియలేస్టేట్ వ్యాపారుల బరితెగింపుకు తార్కాణం అన్నారు. అంతేగాక ప్రక్కనే వున్న ప్రభుత్వ స్థలం సర్వే నెంబరు 890 లోగల 95 సెంట్ల ప్రభుత్వ భూమిలో కబ్జా చేసి వెంచర్లు వేసుకోవడానికి భూ కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే అక్రమ వెంచర్లు వేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి యాప రాల్ల పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఖాదర్ వలీ, మండల నాయకులు దీపక్, ఓబులేసు, ఖదీర్, మహబూబ్, మల్లి పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో దళితుల సమరభేరి

విశాలాంధ్ర-పీలేరు: టీడీపీ ఆధ్వర్యంలో దళితుల సమరభేరి కార్యక్రమం ఉంటుందని మండల తెలుగుదేశంపార్టీఎస్ సిసెల్ అధ్యక్షులు సుభాష్ తెలిపారు. ఈసందర్భంగాఆయన మాటలాడుతు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు యంఎస్.రాజు ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేది గురువారం "దళితుల సమర భేరి "ర్యాలీ జరుగునని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనల అనుగుణంగా గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయిడు దళితుల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పతకాలు తీసుకురావడం జరిగింది. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత దళితుల కు వున్న అన్ని పతకాలను తుంగలో తొక్కి వేసింది. ఎస్ సి కార్పొరేషన్ నిధులను పక్క దారి మల్లించి, స్వాహ్ చేసి వారి స్వంత జేబులో వేసుకున్నారు. వీటన్నీటికి నిరసనగా తిరుపతిలో ఈ నెల 24వ తేది గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం (బస్టాండ్)వరకు "దళితుల సమరభేరి "ర్యాలీ కార్యక్రమం జరుగును కావున మండలం లోని ప్రతి దళిత కార్యకర్త హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీలు, ఎమ్మెల్యే, కలెక్టర్

విశాలాంధ్ర - మదనపల్లె : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మదనపల్లి పర్యటనకు సంబంధించి ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ అధికా రులను ఆదేశించారు. జగనన్న విద్యా దీవెన నాలుగవ విడత నిధులు విడుదల పురస్క రించుకొని మదనపల్లి వస్తున్న ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లలో భాగంగా మంగళవారం ఉదయం కలెక్టర్ గిరీష పిఎస్,ఎస్పీ హర్షవర్ధన్ రాజు,ఎంపీలు మిథున్ రెడ్డి,రెడ్డెప్ప, ఎమ్మెల్యేలు నవాజ్ బాషా, చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జేసి తమీమ్ అన్సారీయా అధికారులతో కలిసి మదనపల్లిలోని బీటీ కాలేజ్ నందలి హెలిపాడ్ పనులు,టిప్పు సుల్తాన్ గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి పనులను పరిశీలించారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా పనులన్నింటినీ పక్కాగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హెలిప్యాడ్ వద్ద భద్రత,శానిటేషన్ పనులు,బహిరంగ సభ ప్రాంతంలో శానిటేషన్, మంచినీరు,తాత్కాలిక టాయి లెట్లు, వేదిక అలంకరణ, వేదికపైన,వేదిక ముందు విఐపి,వివీఐపీ,విద్యార్థులు, తల్లులు, డ్వాక్రా మహిళలు, సాధారణ ప్రజానీకం తదితరుల సీటింగ్ ఏర్పాట్లు,బ్యారికేడింగ్, మైక్ సిస్టం,ఇతర అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు.అనంతరం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి డ్వాక్రా మహిళలు, తల్లులు, విద్యార్థుల మొబిలైజేషన్, ఆహారం, తాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్, విద్యుత్తు, వైద్యం, అగ్నిమాపకం, ప్రజల అర్జీల స్వీకరణ తదితర అంశాలలో అధికారులతో కలెక్టర్, జేసీలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మురళి, కోదండ రామిరెడ్డి, రంగస్వామి, డీఈవో, డిఆర్డిఏ, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, విద్యుత్తు, వైద్యం, ట్రాన్స్ పోర్ట్, ఫైర్, ఆర్టీసీ, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరుల అధికారులు పాల్గొన్నారు.

స్టార్టప్ ప్రోగ్రామ్స్, ఎంఎస్ఎంఈ స్కీములపై మిట్స్‌లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కురబలకోట : కురబలకోట మండలం, మంగళ వద్ద గల మిట్స్ ఇంజనీరిం గ్ కళాశాలలో ఏ.పీ.ఎస్.సి.హెచ్.సి. స్టార్టప్ ప్రోగ్రామ్స్, ఏం.ఎస్.ఎం.ఈ స్కీములపై మంగళ వారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఈ.డి.సి సెల్ వారు సంయుక్తంగా విద్యార్థులకు ఈ అవగహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రేమ్ నోలెస్,అసిస్టెంట్ ప్రొఫెసర్,మేనేజ్మెంట్ స్టడీస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఒక్క ఉద్యోగం మీదనే విద్యార్థులు ఆధారపడకుండా నూతన పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం రుణాలను కూడా అందిస్తోంది. సూక్ష్మ పరిశ్రమలకు రూ.కోటిలోపు పెట్టుబడి,రూ.5 కోట్ల లోపు టర్నోవర్ ఉన్న ఉత్పాదక,సేవా సంస్థలను సూక్ష్మ పరిశ్రమలుగా పరిగణిస్తారని, చిన్న పరిశ్రమలు రూ.10 కోట్ల లోపు పెట్టుబడి, రూ.50 కోట్లలోపు టర్నోవర్ ఉన్న ఉత్పాదక, సేవా సంస్థలను చిన్న పరిశ్రమలుగా పరిగణిస్తారని, మధ్య తరహా పరిశ్రమలు రూ.20 కోట్లలోపు పెట్టుబడి, రూ.100 కోట్లలోపు టర్నోవర్ ఉన్న ఉత్పాదక, సేవా సంస్థలను మధ్యతరహా పరిశ్రమలుగా పరిగణిస్తారని ఆయన అన్నారు. వీటిపై ప్రతి ఒక్కరు అవగహన పెంచుకోవాలన్నారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన, మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ కోసం క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫండ్,జెడ్ సర్టిఫికేట్ స్కీమ్ కింద ఎం.ఎస్.ఎం.ఈలకు లోన్ అసిస్టెన్స్,టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ కోసం లోన్ లింక్డ్ క్యాపిటల్ గ్రాంట్ వంటి కేంద్ర ప్రభుత్వ క్రెడిట్ పథకాల కింద చిన్న వ్యాపా రాలను ప్రారంభించేవారు సులభంగా లోన్స్ పొందవచ్చన్నారు. ప్రతి విద్యార్థి పరిశ్రమల ఏర్పాట్లకు నూతన టెక్నాలజీలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలిపారు. విద్యార్థులు ఇంకొకరికి ఉద్యోగం ఇచ్చేలా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ కల్పన, ఈడీసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎలాంగో పాల్గొన్నారు.

రాయలసీమ జిల్లాలలో కాంగ్రెస్ పాదయాత్రను జయప్రదం చేద్దాం

- ఏపిసిసి ఉపాధ్యక్షులు షాజహాన్ బాషా పిలుపు

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : ఏపీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో రాయ లసీమ జిల్లాలలో జరగబోవు పాదయాత్ర రూట్ మ్యాప్ గురించి కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వ హించారు. మదనపల్లి నియోజకవర్గం, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా నుండి ఏపీసీసీ వైస్ ప్రసిడెంట్,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. డిసెంబర్ 17వ తేది నుండి రాయల సీమలో పాదయాత్ర చేయడానికి అధిష్టానం దిశానిర్దేశం చేసింది. ఇప్పటికే రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రకు కనీవినీ రీతిలో స్పందన లభిస్తోందని,అదే స్ఫూర్తితో రాయలసీమ జిల్లాల పాదయాత్రను విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఓబీసీ జాయింట్ కోర్డినేటర్లు నాగూర్ వల్లి,ఎం.వేమయ్య,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్, రెడ్డిబా,జబీవుల్లా,నాసిర్ , రామసముద్రం కిట్టా,ఖాదర్ బాషా మరియు శీనా, మదనపల్లి రూరల్ మైనారిటీ ప్రెసిడెంట్ సయ్యద్ బాషా,మన్సూర్ అలీ ఖాన్, మహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

ప్రజా పోరును విజయవంతం చేయండి: బీజేపీ

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర శాఖ నిర్ణయించిన "ప్రజా పోరు" కార్యక్రమం రాష్ట్రం నలుమూలల రేపటి నుంచి ప్రారంభం కానుందని అందులో భాగంగా పీలేరులో ప్రారంభమవుతుందని దీనికి రాష్ట్ర పార్టీ నాయకులు హాజరవుతారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటిని ప్రజలకు పేద బడుగు బలహీన వర్గాలకు అందించడంలో బీజేపీ ముందుండి పోరాటం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం ముందుండి పోరాటం చేయాలని ఆ పార్టీ నాయకులు అన్నారు. అందుకోసం భారతీయ జనతా పార్టీ ప్రధాన భూమిక పోషిస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపాలని భారతదేశం మొత్తం బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుంటే కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం కొంత మంది వ్యక్తులు సృష్టించుకున్న స్వయంప్రతిపత్తి కలిగిన రాజ్యాంగం అమలు అవుతోందని దాన్ని ప్రజలందరూ తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు. అటువంటి సమయం ఆసన్నమైందని అందుకోసం ప్రతి ఒక్క ప్రజలు కూడా వారి హక్కులు హరించి పోకుండా కాపాడుకుంటూ రేపటి తరం భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి పోరాటం సాగించాలని రాష్ట్ర భవిష్యత్తు కోసం బీజేపీ మరో అడుగు ముందుకేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు పేరుతో 15వేల స్ట్రీట్ కార్నర్ మీటింగులు నిర్వహించుటకు సిద్ధం అయిందని ఈ పోరాటంలో కేంద్ర పార్టీ, ప్రభుత్వ ప్రధానమైన నాయకులు అందరూ వీలున్న సమయాల్లో వీళ్లు ఉన్న చోట పాల్గొంటారని అందులో భాగంగా జాతీయ నాయకులు కదిరి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి రేపు పీలేరు రానున్నారని , పీలేరు నియోజకవర్గం లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిమ్మనపల్లి పురుషోత్తం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు..

- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - వాల్మీకిపురం : వైసీపీ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. వాల్మీకి పురంలోని అగ్ని బాధితుల కాలనీ , పింగాణీ ఫ్యాక్టరీ ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగులను నింపడమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని, ఈ క్రమంలోనే పార్టీలు, కులమతాలకు అతీతంగా, పేదరికమే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం అవుతుందని , గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చింతల శివానందరెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ కేశవరెడ్డి,ఆర్బికె చైర్మన్ నీళ్ల భాస్కర్, మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్, నాయకులు శ్రీధర్ రాయల్, రమేష్, వేణు, చికెన్ మస్తాన్, సైపుల్లా, మదనమోహన్ రెడ్డి, రమణారెడ్డి,ఇలియాజ్ , ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ , ఏఈలు సుబ్బారెడ్డి, కమలాకర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ , ఏఓ హేమలత, పంచాయతీ ఈవో ఉదయ్ కుమార్ , సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యా దీవెన, వసతి దీవెన విద్యార్థులందరికీ అందించాలి

ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ డిమాండు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యా దీవెన వసతి దీవెన అర్హులైన విద్యార్థులు అందరికీ అందేలా చూడాలని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ కాలేషా డిమాండ్ చేశారు ఆయన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమణయ్య తో కలిసి విలేఖల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు అందరికీ విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందడం లేదు ,కళాశాల ల యాజమాన్యాలు పీజు కట్టమని వత్తిడి చేస్తున్నారని, దీని వల్ల అటు తల్లి తండ్రులను అడగలేక ఇటు యాజమాన్యాల వత్తిడి తట్టుకోలేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. విద్యకు పెద్దపీట వేస్తానన్న జగన్ సర్కారు ఇవాళ విద్యార్థులను విద్య అందాలంటే సకాలం లో విద్యా దీవెన వసతి దీవెన పథకాలు అందించాలి లేకుంటే ఐ.సా(ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్)ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న పోరాటాలు చేస్తామని డిమాండ్ చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సా ముఖ్య కార్యకర్తల సమావేశం లో సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుజ్జల రమణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసమావేశంలోకార్యదర్శి ఆదిత్యారెడ్డిపాల్గొన్నారు.

భవన నిర్మాణ జాతీయ సభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 26,27,28 తేదీలలో రాజమండ్రి లో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభలను జయ ప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు డు బత్తల వెంకటరమణ కోరారు. మంగళ వారం రాయచోటిలో మహా సభల గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతదేశంలో వ్యవసాయం తరువాత అతి పెద్ద రెండవ రంగం భవన నిర్మాణ రంగం అన్నారు. మోడీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు చాలా నష్టం కలుగచేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇసుక నూతన పాలసీ తెచ్చి ఇసుక కొరత సృష్టించి పనులు లేకుండా చెందిందన్నారు. నవరత్నాలు ఇస్తున్నామనే సాకుతో సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే 11 రకాల సౌకర్యాలు ఎత్తవేసి, దాదాపు 1200 కోట్లు బోర్డు నుండి డబ్బులు వాడుకొని భవణ నిర్మాణ కార్మికుల నోట్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మట్టి కొట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు,రెడ్డయ్య,దేరంగుల శ్రీనివాసులు, సురేష్, చిట్టెమ్మ,రూపా,ఫయాజ్, షేక్ ఆలా పాల్గొన్నారు..

సంతలో లైట్లు ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర-గాలివీడు : మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కనే ఉన్న కూర గాయలు సంతలో వెలుతురు లేకపోవడంతో రాత్రి సమయంలో విష సర్పాలు ,అసంఘిక శక్తులతో ప్రయాణి కులను భయ కంపితులు కాకుండా ఉండేందుకు వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మీదేవమ్మ చొరవతో సంత లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించారు.ఆ ప్రాంతంలో ట్యూషన్ కు వెళ్లే విద్యార్థులు,పాదచారులకు సమస్య తొలగిందని స్థానిక వైస్సార్సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌తో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్ తో ప్రాజెక్టుల ప్రదర్శన లో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెంపొందు తుందని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో 5 అంశాలలో 51 ప్రాజెక్టులపై విద్యార్థులు ప్రదర్శించడం జరిగిందన్నారు. వాటిని న్యాయ నిర్ణేతలు పరిశీలించి ఒక్కొక్క విభాగం నుండి ఒక ప్రాజెక్టును ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో ఐదు ప్రాజెక్టులను ఎంపిక చేసినట్లు తెలియజేశారు ఈ ప్రాజెక్టులను డిసెంబర్ 12న మండల స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ప్రాజెక్టుల ప్రదర్శన వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొం దుతుందన్నారు. సైన్స్ సబ్జెక్టు పట్ల భయం పోయి ఆసక్తి పెరుగు తుంద న్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రామయ్య, నబి రసూల్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

హింస లేని సమాజంతోనే మహిళా సాధికారిత

- మహిళా శిశు సంక్షేమ శాఖ సీనియర్ కౌన్సిల్ పర్వీన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: హింస లేని సమాజం ఉన్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమని కడప అన్నమయ్య జిల్లాల మహిళా శిశు సంక్షేమ శాఖ సీనియర్ కౌన్సిల్ పర్వీన్ అన్నారు. సి .ఎం .ఎస్ (సెంట్రల్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ) ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ఎన్జీవోహోంలో మహిళా సాధికారిత పై మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సదస్సు జరిగింది. సి ఎం ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. సదస్సును ఉద్దేశించి పర్వీన్ మాట్లాడుతూ కేవలం చట్టాలతోనే మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టలేమని చిన్న వయసు నుంచే తల్లిదండ్రులు పిల్లలను ఆడా మగా అనే తేడా లేకుండా పెంచాల్సిన అవసరం ఉందని అప్పుడే మహిళలపై జరిగే హింసను అరికట్ట గలమన్నారు. గృహింస రక్షణ చట్టంపై ఆమె ప్రత్యేకంగా వివరించారు. సి ఎం ఎస్ స్టేట్ కోఆర్డినేటర్ వైశాలి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుకు పోతున్నప్పటికీ వారిపై జరుగుతున్న శారీరక మానసిక హింస వారిని వెనక్కి నెడుతోందని దీనిని పురుష ప్రపంచం ఆలోచించి మహిళలను మనుషులుగా చూడాలని వారి హక్కులను అనుభవించుకున్నట్లు చేయాలని అన్నారు. అన్నమయ్య జిల్లా న్యాయవాదుల సంక్షేమ సమితి అధ్యక్షులు రాజకుమార్ రాజు అఖిలభారత న్యాయవాదుల సమైక్య జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు పురుషులతోపాటు సమాన హక్కులు అనుభవించలేకపోతున్నారని, కొంతమంది పురుషులు మానవ మృగాలుగా ప్రవర్తి స్తూ మహిళలను అత్యంత దారుణంగా హత్యలు చేస్తున్నారని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరే కించాల్సిన అవసరం ఉందని అన్నారు. మానవ మృగాలను ఈ సమాజం నుండి వెలివేసి మహిళల జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని వారు పేర్కొన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తున్న ఐపీసీ సెక్షన్లు 354, 366 ఏ, 376, 494, 498-ఏ, 509 గురించి వివరించడమే గాక న్యాయవ్యవస్థలో మహిళలకు ఉన్న ఉచిత న్యాయ సహాయం గురించి వారు వివరించారు ఈ కార్యక్రమంలో డ్రాప్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షులు సుగుణ ఎన్జీవో కన్సల్టెంట్ షరీఫ్ డ్రాప్స్ ఫీల్డ్ ఆఫీసర్ ఉమాదేవి వివిధ గ్రామాల నుంచి వచ్చిన సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీ టీచర్లు పాల్గొని ప్రసంగించారు. అనంతరం మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకించాలంటూ సదస్సులో పాల్గొన్న వ్యక్తులు పోస్టర్లను విడుదల చేశారు.

దాతల సహకారంతో సేవలు కొనసాగిస్తాం..

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దాతల సహకారంతో సేవలు కొనసాగించి సమాజ సేవకు తోడ్పడతామని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని భవిత కేంద్రం నందు విద్యార్థులకు సుండుపల్లి మండలం పెద్దపల్లికు చెందిన మల్లికార్జున నాయుడు, మానస ల కుమార్తె మన్విత పుట్టిన రోజు సందర్భంగా అన్న దానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహమ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలు,ఇతర శుభకార్యాలకు అధిక డబ్బు ఖర్చు చేయకుండా అందులో కొద్ది బాగమైనా సేవా కార్యక్ర మాలకు ఉపయోగించాలని తెలిపారు. సమాజానికి సేవంచేడంలో కలిగే సంతృప్తి వర్ణించలేనిదన్నారు. సేవా కార్యక్రమాల పట్ల అవగాహనా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత మల్లికార్జున నాయుడు, మానస,చాన్ బాషా,లయన్ వెంకట చలపతి, రాజశేఖర్ రాజు, జ్యోతిష్, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కెవి పల్లి మండల అభివృద్ధిపై ఎంపీ,ఎమ్మెల్యే ను కలసిన గజ్జల

విశాలాంధ్ర-కెవిపల్లి : రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డిని కెవిపల్లి మండల వైసీపీ యూత్ కన్వీనర్ గజ్జల శీను రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మండలం లోని పలు అభివృద్ధి పనుల పై ఆయన చర్చించారు.

బిందు సేద్యంతో పంటల సాగు సులభం

- ఏపీఎంఐపి జిల్లా అధికారి వెంకటేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆరుతడి పంటలు, కూరగాయలు, పూలు, పండ్ల తోటల పెంపకానికి బిందు సేద్యం పరికరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని జిల్లా ఏపీఎంఐపి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ఏపీఎంఐపి కేంద్రంలో మంగళవారం సుండుపల్లి, వీరబల్లి, సంబేపల్లి, చిన్నమండెం మండలాలకు చెందిన ఆర్ బి కే ల సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎంఐపీ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బిందు సేద్యం ప్రోత్సాహకానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇప్పటికే జిల్లా పరిధిలో నాలుగు వేల హెక్టార్లలో బిందు సేద్యంతో పంటలు సాగు అవుతున్నాయన్నారు. సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం, పెద్ద రైతులకు 70 శాతం రాయితీపై బిందు సేద్యం పరికరాలు ఇస్తున్నామన్నారు. బిందు సేద్యం పరికరాలకు ఆర్బికే కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా రైతులకు తెలియపరచాలన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు తీసుకొని ఆర్.బి.కేల శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించాలన్నారు. సమావేశం లో జిల్లా ఉద్యానవనాధికారి రవిచంద్రబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిశీలనలో ప్రతి రైతుకు బిందు సేద్యం పరికరాలు ఉన్నాయా లేదా గమనించాలన్నారు. అలాగే బిందు సేద్యంతో మామిడి తోటలు, ఇతర పండ్లతోటల పెంపకానికి బాగా ఉపకరిస్తాయన్న విషయాన్ని రైతులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సుండుపల్లె ఉద్యానవన అధికారిని వనిత కూడా పాల్గొన్నారు.